# స్మృతి

## అంగర వెంకటకృష్ణారావు

ఆస్పత్రి పురుళ్ళ వార్డు. లేబరు గది బైట చావిట్లో కూచున్నాడు సోమసుందరం. గడ్డంకింద యెడంచెయ్యి పెట్టి కింది పెదిమె పైకి నొక్కుతున్నాడు. తదేకంగావున్న అతనిదృష్టి పులకరించిన మీసాల మీంచి జారి కిందపడుతుంది.

సోమసుందరం గుండె టువ్వ్ టువ్వ్ అంటూంది. 'బాబో...' ఆకాశాన్నంటుతుంది లేబరు గదిలోంచి కేక. అదిరిపడ్డాడు సోమసుందరం. పెళ్ళాం నొప్పులుపడుతుంది. అప్పటికి మూడుకడుపులుపోయేయి. అతడూ ఆవిడా మిగిలేరు. అందుకు యెవరిపాపం కారణం? ఇది నాలుగోది.

ఆలోచిస్తున్నాడు. అమృతాంజనం బొమ్మల్లా అటూ యిటూ తిరుగుతూన్న నర్సులు యేదో లీలగా తోస్తున్నారు. అతడి మనస్సు స్మృతిపథం పొలిమేర్లు దాటి గూడు తప్పినపక్షిలా యెగురుతూంది.

పన్నెండేళ్ళ కిందట. చదువుతూన్న రోజుల్లో నాన్న శ్రీకాకుళం తీసుకెడుతున్నాడు పిల్లని చూడ్డానికి. తన కప్పుడు పెళ్ళిచేసుకోవాల్ని లేదు. తన హృదయం నిద్రపోతూన్న చెరువులావుంది. కాని తనకి పెళ్ళిచూర్పి అభిప్రాయం లేకపోలేదు.

రైలు 'గుఫ్‌గుఫ్'మని వెడిపోతూంది తన ఆలోచనల్లాగే. చెట్లూ చామలూ, కొండలూ టెలిగ్రాఫ్ స్తంభాలూ వెనక్కి పరుగెడుతున్నాయి తనఆలోచనలకి వ్యతిరేకంగా జరుగుతూన్న సంఘటనల్లా.

పాతపద్ధతులు మంచివికావు. వివాహం వ్యక్తిగత విషయం. స్త్రీపురుషులొకరొకర్ని బాగా అర్థంచేసుకుని పెళ్ళిచేసుకోవాలి. అలాజరగడంలేదు కాబట్టే సాధారణంగా భార్యాభర్తల అభిప్రాయాలు వాళ్ళ జాతకాల్లోనే కలుస్తాయి. నిత్యజీవితంలో మాత్రం 'అమ్ముదాం అంటే కొందాం!'

అయినా యీ తండ్రి వటి మొండిఘటం. శ్రీకాకుళం తీసుకెళ్ళి తీరేడు. పిల్లనిచూపించి సంబంధం ఖాయం చేశాడు. సోమసుందరం సంబంధానికైతే మెహమో చేడు కాని, వెంటనే పెళ్ళిచేసుకోనన్నాడు. బి. ఎ. పూర్తయేకా చేసుకుంటానన్నాడు. పిల్లగలవాళ్ళూ అట్టే పట్టుపటలేదు. అసలు సంబంధం అంటూ స్థిరపడింది కనక పెళ్ళెప్పుడైనా పరవాలేదన్నారు.

సోమసుందరం అసలు పిల్లనిచూడలేదు. అతని కింతకుముందే తలతిరిగిపోయింది. తండ్రితో యెకాయెకీని యింటికి రాకన్నాడు.


'ఈ వూళ్లో మా చిన్ననాటి స్నేహితుడొకడున్నాడు. వాణ్ణిచూసొస్తా'

సరే అన్నాడు తండ్రి.

రామం సోమసుందరాన్ని చూడగానే సంతోషంపట్టలేక అట్టే కౌగలించుకొన్నాడు.

'ఏంరా సుందరం. కొంచెం జమాయించావే. నీతస్సాదియ్యా, యేంచదువుతున్నావురా...'

'బి. ఎ. జూనియర్. నువ్వేం చేస్తున్నావురా కోడి రామ్మూర్తీ...' రామం చదువుకునేరోజుల్లో సంపాదించిన పేరది. రామం కోడి రామ్మూర్తిలాయేనుగుని ఛాతీమీద యెక్కించుకోలేదుగాని వోమాటు వాళ్ళ




"ఇక్కడ జీవితభీమాపాలసీ అమ్మడానికి ప్రయత్నిస్తే లాభం లేదనుకుంటా!"

గేదపెయ్యని యెక్కించుకొన్నాడు. ఒక రిబ్బ విరిగిం:.

'ఏంచేస్తున్నావ్......హాయిగా భోం చేస్తున్నా. మనచదువు తగ్గఫారంతో కంచి కెళ్ళింది. పొలంపని చూసుకొంటున్నా...'

రామం దురదృష్టవంతు డనుకున్నాడు సుందరం. పరీక్షల్లో అతకన్నిటిలో నూటికి నూరు వచ్చేవి. ఏం లాభం! వాళ్ళ నాన్న చదవ నివ్వలేదు.

'జానకీ...సుందరం వచ్చేడు... కాఫీ, టిఫిన్ తీసుకురా...'

ఇద్దరూ చాపమీద కూచున్నారు. గడి యారం మూడు కొట్టింది. జానకి రెండు పళ్ళాలతో టిఫిన్ తీసుకువచ్చింది, డజనేసి కోవా బిళ్ళలు.

'ఏమిట్రోయ్ రామం. నేనేం బకాసు రుడిననుకున్నావా? డజను కోవా బిళ్ళలు!'

'నీ బతుకెప్పుడూ వొక్కలాగే వుందిరా చవట పెద్దమ్మ... ఇంకా కార్మినేటివ్ మిక్శ్చర్ తాగుతున్నావా?...' గుట్టం పకిలించినట్లుగా నవ్వాడు.

'చూడు జానకీ - మేం చదువుకొనే రోజుల్లో వీడివాలకం చూసే నవ్వుకుపోదువు. ఆస్తమానం ముక్కుతూ మూలుగుతూండే వాడు. వాళ్ళనాన్నగారి సంపాదనలో సగం వీడి మూలాన ఆ బొంకులు దిబ్బపక్క నున్న ఆ డాకరుకే కైంకర్యం అయేది... ఇప్పుడు కొంచెం బాగానే వున్నాడులే...'

జానకి చిరునవ్వుతో సుందరం వేపు చూసింది. సుందరం సిగ్గుగా ఆపిల్ల వేపు చూసేడు...ఆ కళ్లు! చెంపకు చేర జేసి... ఆమె హృదయంలో కోమలత - నిత్యసంతోషం, ప్రస్ఫుటిస్తున్నాయి. గండుమలవంటి ఆ రెండుకళ్ళూ! వాటికి చూపరుల్ని విద్యుదావేశితుల్ని చేసే శక్తివుంది.

'మా చెల్లెలు రా...స్కూల్ ఫైనల్ చదువుతూంది...'

సుందరం వాళ్లింటిలో రెండు గంట లుందామని వచ్చేడు. రెండురోజులు పొడి గించేడు: పదిరోజులున్నాడు. ఈ స్వల్ప కాలంలో జానకి ప్రేమంటే యేమిటో తన హృదయంలో వుప్పెన లేవదీసింది. ప్రేమ మధురంగా వుంటుందని పుస్తకాల్లో చదివేడు సోమసుందరం. అదిప్పుడు తన అణువు అణువులో భగభగమండే అగ్ని జ్వాలలు లేవనీసిందేం! ఇదే ప్రేమ. ఇతర మైనది ప్రేమకాదు.

ఇంటిముఖం పట్టేడు సోమసుందరం. జానకి తలపులు అన్నిప్రక్కలనుంచీ ఇనప కమ్మీల్లా కొడుతున్నాయి. ఆమె మధుర గానం తనగుండె లోతుల్లో గూంగ్రడిస్తూంది. ఆమె నవ్వు ప్రతినిత్యం విడవకుండా తన చెవుల్లో మారుమ్రోగుతూంది.

చన్నీళ్ళ స్నానం చేసినా, నేలమీద పడుకున్నా - బత్తాయి పళ్ళు తిన్నా,

యేం జేసినా తన శరీరాత్మలు అనునిత్యం ఆకాశం అంత యెత్తు మంటల్లో దగ్ధమై పోతున్నాయి. జానకిని మరవలేడు. ఎన్నో సార్లు ఆత్మహత్య చేసుకొందామనుకున్నాడు, కాని...కాని...కాలం కనికరం లేనిది. కసాయిది. గిరగిరా తిరుగుతూ కిందుమీదులు మార్చేస్తుంది. స్మృతుల్ని విస్మృతి భూగర్భంలో పూడ్చిపెడుతుంది.

కాలం రబ్బరులా పనిచేసింది. సోమసుందరం పెళ్ళి లగాయితూ అతడి హృదయంలో జానకి బొమ్మని చెరప జొచ్చింది. క్రమేణా పూర్తిగా చెరిపివేసింది.

సోమసుందరం భార్యకి మూడు గర్భాలు పోయాయి. ఇది నాలుగోది. అతడు ప్రభుత్వోద్యోగం చెసూ గౌరవం డబ్బూ సంపాదించేడు. తండ్రికి ఆరు తల్లికీ నాలుగు తద్దినాలు పెట్టేడు. ఇంకా యింకా యెన్నో పనులుచేసి లోకంలో పేరుసంపాదించేడు... కాని, జానకి!

లేచి నెమ్మదిగా లేబరుగదిలోపల వడ వలో కెళ్ళేడు. తలుపు తెరుచుకొంటూ నర్సు వచ్చింది.

'సోమసుందరంగారు మీరేనా... బంతిలా వుంది.' ఆడపిల్ల - ఇదిగో - నర్సు కళ్ళల్లోకి చూసేడు సుందరం...ఆకళ్ళు...అలాగే... అవే...'జానీ...' గట్టిగా అరిచేడు. ఆమె విగ్రహంలా నిల్చుంది...'జానీ...నువ్వా... నువ్వు మరి...' 'ఆ నేనే...ఏం? పెళ్ళి చేసుకోలేదా అని అడగబోతున్నారా? నిజమే...చేసుకోలేదు...ఆనాడు ప్రశస్తమైన శ్రీకాకుళం కోవా బిళ్ళలిచ్చాను. ఇవాళ కోవాబిళ్ళలాంటి కూతుర్నిస్తున్నా... చాలదూ...వస్తా, పేషెంటుదగ్గరుండాలి..' ఆమె వెళిపోయింది.

అతడి స్మృతిపథంలో సుదూరంగా యేదో యెుట్టిగా మంటలా లేచింది.

సోమసుందరంభార్య తనకూతురికి తన తల్లి పేరుపెట్టింది 'వెంకమ్మ' అని. కాని సుందరంమాత్రం 'జానకీ' అని పిలిచేవాడు ఎన్నోసార్లడిగిం దావిడ మధ్యలో దారి బుచ్చిలా యీ జానకి యెవరని...అతడు జవాబు చెప్పేవాడుకాడు గాని ఆ ప్రశ్న అతడికి మధురవ్యథ ప్రసాదించేది...స్మృతి పథంలో సుదూరంగా యేదో యెుట్టి యెుట్టిగా...మంటలా... ★


స్కినెడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.



RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0. ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, ఆజంపురా మార్కెట్ వద్ద — హైద్రాబాదు 2.



తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో. అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచ పుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్రాణిభావిత క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజీ ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W)
P. O. Box No 587, Calcutta.